క్లుప్తంగా

మనుస్మృతి ప్రతులు దహనం



నేరేడుచర్లలో మనుస్మృతి ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

నేరేడుచర్ల : పట్టణంలోని ప్రధాన కూడలిలో బుధవారం బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో మనుస్మృతి ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు మాట్లాడారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు ఐక్యంగా ఉండాలని, మన ఓటు మన వారికే వేసుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ రాజ్యాధికారం దిశగా పయనించాలన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కోమ్రరాజు వెంకట్, మలిగిరెడ్డి జనార్దన్‌రెడ్డి, పానుగంటి మహేష్, హజరత్, కాటమయ్య, చింతలచెరువు లక్ష్మయ్య, నల్ల గొండ లింగయ్య తదితరులు ఉన్నారు.

నిబంధనల ప్రకారమే సిబ్బంది నియామకాలు

నడిగూడెం : ఎత్తిపోతల పథకాలపై ప్రభుత్వ నిబంధనల ప్రకారమే సిబ్బందిని నియమించారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చట్టబద్ధంగా ప్రత్యేక ఏజెన్సీ ద్వారా నియామకాలు చేపట్టారన్నారు. బీఆర్ఎస్ నాయకులు మాత్రం ఉత్తమ్ దంపతులపై అసత్య ప్రచారం చేయడం తగదన్నారు. గత ప్రభుత్వం కన్నా కాంగ్రెస్ హయాంలోనే ఉద్యోగ అవకాశాలు అధికంగా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు దున్నా శ్రీనివాస్, నాయకులు మొక్క భిక్షపతి, పల్లపు శ్రీనివాస్, దున్నా లింగయ్య, దేవరంగుల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మండపం నిర్మాణానికి విరాళం అందజేత

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయానికి అనుబంధంగా చేపట్టే కల్యాణ మండపం నిర్మాణానికి బుధవారం ఆలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన మద్దాల భవానిప్రసాద్, ఛాయమంజరి దంపతులు రూ.10,116 విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు భవురిశెట్టి వెంకటరత్నం, కార్యదర్శి కొండా వెంకటసత్యనారాయణ గుప్త, కోశాధికారి వందనపు సూర్యప్రకాష్‌రావు పాల్గొన్నారు.

మురుగునీరు రోడ్డుపై పారుతోందని ఆందోళన



కాపుగల్లులో ఆందోళన చేస్తున్న 1వ వార్డు ప్రజలు

కోదాడరూరల్ : కోదాడ మండలంలోని కాపుగల్లులో గల 1వ వార్డులో మురుగునీరు రోడ్డుపై పారుతోందని స్థానికులు బుధవారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డ్రెయినేజీలో పూడిక తీయకపోవడంతో మురుగునీరు రోడ్డుపై పారుతుందని తెలిపారు. దీంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని, దోమల వ్యాప్తి చెందుతున్నాయన్నారు. అధికారులు స్పందించి నీరు రోడ్డుపైకి రాకుండా తగు చర్యలు తీసుకోవాలని వార్డు ప్రజలు కోరారు.

పాఠశాల గుర్తింపు రద్దుచేయాలి

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం తమ పాఠశాల విద్యార్థులతో ఇతర పాఠశాల విద్యార్థుల వివరాలు తేవాలని ఒత్తిడి చేస్తున్నారని విద్యార్థి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.భిక్షంనాయక్ ఆరోపించారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సదరు పాఠశాల విద్యార్థులకు అడ్రస్ నింపే ఫారాలు ఇచ్చి వాటిలో విద్యార్థుల అడ్రస్, ఫోన్ నంబర్లు నింపుకుని రావాలని అంటుండడంతో వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఈ విషయంపై విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి నిబంధనలు పాటించని ఆ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

గంగాచారికి నివాళి

నడిగూడెం : మండల కేంద్రానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు జూలూరి గంగాచారి (52) ప్రథమ వర్ధంతిని బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, సీఐటీయూ మండల అధ్యక్షుడు మల్లెల వెంకన్న, నాయకులు అనంతుల కృష్ణయ్య, ముసుకు వీరస్వామి, షరీఫ్, ఫయాజ్, సీతయ్య పాల్గొన్నారు.



మఠంపల్లిలో మేరీమాత, బాలయేసు ప్రతిమలతో తేరు ఉత్సవం నిర్వహిస్తున్న క్రైస్తవులు



కోదాడరూరల్ : నయానగర్‌లోని బాప్టిస్ట్ చర్చిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు, పాస్టర్లు



హుజూర్‌నగర్‌లోని చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

యేసుక్రీస్తు లోక రక్షకుడు

మఠంపల్లి : యేసు క్రీస్తు లోక రక్షకుడని, లోక రక్షణార్థమే ఆయన జన్మించారని రెవరెండ్ ఫాదర్ మార్టిన్ పసల అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శుభవార్త చర్చిలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉదయం క్రైస్తవులను ఆయన క్రీస్తు సందేశమిచ్చారు. అనంతరం దివ్యబలిపూజ నిర్వహించారు. మధ్యాహ్నం కొవ్వొత్తుల సమర్పణ గావించారు. సాయంత్రం తేరుపై బాలయేసు, మేరీమాత ప్రతిమలతో గ్రామోత్సవం గావించారు. ఈ కాగా కాకుమాను జోసెఫ్ బృందం ఆలపించిన క్రైస్తవ భక్తి గేయాలు అలరించాయి. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆదూరి స్రవంతి కిషోర్‌రెడ్డి, గాదె జయభారత్‌రెడ్డి, గాలి చిన్నపురెడ్డి, బాలశౌరెడ్డి, ఆంతోనిరెడ్డి, థామస్‌రెడ్డి, జార్జిరెడ్డి, లూర్దుమారెడ్డి, ఆనందరెడ్డి, ఇన్నారెడ్డి, లూర్దురెడ్డి, జోసెఫ్‌రెడ్డి, ప్రకాష్‌బాబు, దైదారాయులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

మఠంపల్లి మండలంలో..

మండలంలోని రఘునాథపాలెం, చౌటపల్లి, యాతవాకిళ్ల, అల్లీపురం, పెదవీడు, కొత్తతండా, తదితర గ్రామాల్లో క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు. ప్రార్థనలు చేశారు.

క్రీస్తు చూపిన సన్మార్గంలో నడవాలి

కోదాడరూరల్ : ప్రజలు ఏసుక్రీస్తు చూపిన సన్మార్గంలో నడవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, టీపీసీసీ సభ్యుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు. బుధవారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పట్టణంలోని నయానగర్‌లో గల బాప్టిస్ట్ చర్చిలో కేక్ చేసి క్రైస్తవులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్ యేసయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్ లంకెల రమాదేవి నిరంజన్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యురాలు వంటిపాక జానకి, బొల్లికొండ కోటయ్య, జగ్గునాయక్ తదితరులు ఉన్నారు.

124 ఏళ్ల నాటి సీఎస్ఐ చర్చిలో..

నడిగూడెం : మండల కేంద్రంలోని 124 ఏళ్ల నాటి సీఎస్ఐ చర్చితో పాటు మండల వ్యాప్తంగా బుధవారం క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చిల్లో కేక్ కట్ చేశారు. అనంతరం పాస్టర్లు బైబిల్ సందేశాన్ని బోధించారు. వేడుకల్లో పాస్టర్లు రెవరెండ్ కెయిన్. సుధాకర్‌బాబు, జీఆర్.అబ్రహం, ముక్తేశ్వరరావు, బచ్చలకూరి గాబ్రియేలు, ఆర్మ్ స్ట్రాంగ్, కాసాని యేసురత్నం, మాతంగి నెహెమియా, జయరాజు, ధనికొండ కర్నాకర్, సుబ్రహ్మణ్యం, క్రైస్తవులు పాల్గొన్నారు.

కులమతాలకు అతీతంగా క్రిస్మస్ వేడుకలు

గరిడేపల్లి : ప్రపంచ వ్యాప్తంగా కులమతాలకు అతీతంగా జరుపుకునే అతిపెద్ద పండుగ క్రిస్మస్ అని గ్రంథాలయ సంస్థ ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ చైర్మన్ అల్లం ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం గరిడేపల్లి మండలంలోని రాయినిగూడెం గ్రామంలో సువార్త ఫుల్ గాస్పల్ చర్చిలో బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకలో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో నరేష్, సంఘపెద్ద పిల్లి నాగేశ్వరరావు, సత్యం, ఆశీర్వాదం, వీరయ్య, ఏసురత్నం, ముత్తయి, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శం

గరిడేపల్లి : ఏసుక్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు ఎస్‌కె చాంద్‌మియా, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండ సైదులుగౌడ్ అన్నారు. బుధవారం గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో గల కల్వరి ధార ప్రార్థన మందిరంలో పాస్టర్ మోజెస్ పాలు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అమరగాని రవితేజ జ్ఞాపకార్థం మేనమామ కొండ సైదులుగౌడ్ వృద్ధులకు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం చాంద్ ఆధ్వర్యంలో క్రిస్మస్ కేక్ కట్ చేశారు. సంఘ పెద్దలు కొండ మంగమ్మ, కీత పాపయ్య, ప్రభాకర్, భవాని, ఎఫ్సీబా, దొంతగాని లక్ష్మి, కీత సుజాత, పిచ్చమ్మ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మున్సిపాలిటీతో పాటు మండల వ్యాప్తంగా బుధవారం క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చిల వద్ద ఏసు క్రీస్తు జనన వృత్తాంతంత నుంచి మరణం వరకు బొమ్మల రూపంలో ప్రదర్శన నిర్వహించారు.

పాలకవీడు : మండల వ్యాప్తంగా బుధవారం క్రిస్మస్ (క్రీస్తు పుట్టిన రోజు) వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రార్థనలు చేశారు. పాస్టర్లు క్రీస్తు బోధనలు తెలియజేశారు.

మోతె : మండల కేంద్రంతో పాటు రావిపహాడ్, సిరికొండ, మామిళ్లగూడెం, ఉర్లుగొండ, అన్నారిగూడెం గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ పండుగను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మందిరాల్లో ప్రార్థనలు చేశారు. కేక్ కట్ చేసి భక్తులకు పంచారు.

మేళ్లచెరువు : మండలంలోని అన్ని గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

చిలుకూరు : మండల కేంద్రంతో పాటు బేతవోలు, పోలేనిగూడెం, జెర్రిపోతులగూడెం, చెన్నారిగూడెం, రామాపురం, కొండాపురం, ఆర్లెగూడెం తదితర గ్రామాల్లో బుధవారం క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రార్థనలు చేశారు. కేక్ కట్ చేశారు. పాస్టర్లు క్రీస్తు సందేశం ఇచ్చారు. ఆచార్యులగూడెంలోని చర్చిలో ఆలోచన ఫౌండేషన్ చైర్మన్ నాగరాజు ఆధ్వర్యంలో కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, ఎస్ఐ రాంబాబు గౌడ్ కేక్ కట్ చేశారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ, ప్రజాప్రతినిధులు, పాస్టర్లు, భక్తులు పాల్గొన్నారు.

మునగాల : మండల వ్యాప్తంగా బుధవారం క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చిల్లో పాస్టర్లు క్రీస్తు సందేశాన్ని వినిపించారు. మండల కేంద్రంలోని పెనుయేలు వర్షిప్ కేంద్రంలో బిషప్ డాక్టర్ జె.సుదర్శనం, పాస్టర్లు జె.జె.సామ్యూల్‌సన్, ఎం.రాజేష్, జె.సమూయేలు దైవ సందేశాలు తెలియజేశారు. నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు.

హుజూర్‌నగర్ : పట్టణంలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. పశువుల పాకలో ఏసు జనన వృత్తాంతంపై ప్రదర్శనలు నిర్వహించారు. పాస్టర్లు, సంఘ సభ్యులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ..

శ్రీనగర్ కాలనీలో గల గుడ్ న్యూస్ చర్చిలో పాస్టర్ వి.రాజు.. పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. సియోను ప్రార్థన మందిరంలో పాస్టర్ రంజిత్ సుధా.. పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు.

చింతలపాలెంలో..

చింతలపాలెంలో మండలంలో బుధవారం క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చింతలపాలెం, దొండపాడు, వజినేపల్లి తదితర గ్రామాలలో గల చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని లింగగిరిలో గల బేతస్థ పెంతకోస్తు చర్చిలో పాస్టర్ పెనజస్‌పాల్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తువు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, భక్తులు పాల్గొన్నారు.



చిలుకూరు : ఆచార్యులగూడెంలోని చర్చిలో కేక్ కట్ చేస్తున్న డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, ఎస్ఐ



మఠంపల్లి : శుభవార్త చర్చిలో పశువుల పాకను సందర్శిస్తున్న సీఐ చరమందరాజు



మఠంపల్లి : శుభవార్త చర్చిలో క్రైస్తవులకు సందేశమిస్తున్న ఫాదర్ మార్టిన్



హుజూర్‌నగర్‌రూరల్ : లింగగిరిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



నేరేడుచర్ల : దిర్శించర్లలో..



నడిగూడెం : సీఎస్ఐ చర్చిలో కేక్ కట్ చేస్తున్న పాస్టర్, తదితరులు



మునగాల : విజయరాఘవపురంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవులు



హుజూర్‌నగర్ : మహిళలకు చీరలు పంపిణీ చేసిన పాస్టర్ రాజు



మునగాల : క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న పాస్టర్లు



చిలుకూరులో..



పాలకవీడులోని చర్చిలో ప్రార్థనలు చేస్తున్న భక్తులు



గరిడేపల్లి : రాయినిగూడెంలో వేడుకల్లో పాల్గొన్న అల్లం ప్రభాకర్‌రెడ్డి, బిషప్, తదితరులు



మఠంపల్లి : కొత్తతండాలో కేక్ కట్ చేస్తున్న పాస్టర్లు, స్థానికులు



మునగాల : పెనుయేలు చర్చిలో పేదలకు దుస్తులు అందజేస్తున్న పాస్టర్ సామ్యూల్‌సన్



గరిడేపల్లి : కీతవారిగూడెంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



మేళ్లచెరువు : రామాపురంలో..

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు



మేళ్లచెరువు : వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

మేళ్లచెరువు : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మేళ్లచెరువు మండల కేంద్రంలోని శ్రీగోదా భూనీళా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం, రామాలయంలో బుధవారం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గోపూజ, నిత్యార్చన, తొమ్మిదవ రోజు తిరుప్పావై పాశుర విన్నపం నివేదన, మంగళ నీరాజన మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరగిరినాధుని రంగభట్టాచార్యులు, తరుణ్ దత్తు, కొంకపాక రాధాకృష్ణమూర్తి, శర్మ, నక్క కొండారెడ్డి, ఈఓ శంభిరెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం గొప్పది



అన్నదానం నిర్వహిస్తున్న దాతలు

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో బుధవారం హైదరాబాద్ పట్టణంలోని బాచుపల్లికి చెందిన కార్పొరేటర్ కొలను వీరేందర్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని అన్నదానం చేశారు. వీరేందర్‌రెడ్డి స్నేహితుడు కరివేద చంద్రశేఖర్‌రెడ్డి సహకారంతో సామాజిక ఉద్యమకారుడు వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అన్నిదానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని అన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ముత్తవరపు రమేష్, గంగూరి సంతోష్, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి, కనకారావు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగింది. 25వ వార్డులో కాంగ్రెస్ వార్డు ఇన్‌చార్జ్ గోదాల జానకిరాంరెడ్డితో పాటు వార్డు ఆఫీసర్ ఇంటింటి సర్వేను నిర్వహించారు. ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వద్దకు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకొని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. వారి వెంట స్థానికులు పాదిల వినోద్, బీమ్లానాయక్, సుదర్శన్, లక్ష్మీదుర్గ, వెంకట్‌రెడ్డి, శివ, సంతోష్ తదితరులున్నారు.

ప్రభుత్వం ఆప్షన్లు ఇవ్వడం హర్షణీయం

అర్వపల్లి: వివిధ శాఖల్లో సర్దుబాటు చేసిన పూర్వ వీఆర్ఓ, వీఆర్ఏలను ప్రభుత్వం తిరిగి రెవెన్యూ శాఖలోకి ఆహ్వానిస్తూ ఆప్షన్లు ఇవ్వడం హర్షణీయమని పూర్వ వీఆర్ఏల సంఘ రాష్ట్ర కో చైర్మన్ దాసరి వీరన్న అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ కొత్త రెవెన్యూ చట్టాన్ని స్వాగతిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయి ఆదర్శప్రాయుడు



కోదాడరూరల్ : మున్సిపల్ కార్మికులను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు



నేరేడుచర్లలో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

కోదాడరూరల్ : దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ఆదర్శప్రాయుడని బీజేపీ సీనియర్ నాయకుడు, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కనగాల వెంకట్రామయ్య అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని 15 వార్డులో వాజ్‌పేయి శతజయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేసి మాట్లాడారు. దేశాభివృద్ధికి వాజ్‌పేయి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు. ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా నిజాయితీతో రాజకీయాలు చేశారని అన్నారు. కార్యక్రమంలో నూనె సులోచన, కనగాల వెంకట్రామయ్య, సాతులూరి హనుమంతురావు, యాదా రమేష్, వెలువల చిట్టిబాబు, చిలుకూరి శ్రీను, ఓరుగంటి పురుషోత్తం తదితరులు ఉన్నారు.

దేశం కోసం తపించిన వ్యక్తి వాజ్‌పేయి

నేరేడుచర్ల : దేశ అభివృద్ధి కోసం అనునిత్యం తపించిన వ్యక్తి దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి అని బీజేపీ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం నేరేడుచర్లలోని బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కొణతం నాగిరెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు తాళ్ల నరేందర్‌రెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షులు కాలం నాగయ్య, ఏమిరెడ్డి శంకర్‌రెడ్డి, కాలువ సైదులు, పూర్ణచందర్‌రావు, దేవిరెడ్డి నాగిరెడ్డి, కొణతం కిరణ్‌రెడ్డి, గోట్టేటి పవన్, పుల్లెంల సతీష్, పెండెం నరేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.



గరిడేపల్లి : వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



నడిగూడెం : రామాపురంలో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

దేశానికి వాజ్‌పేయి సేవలు మరువలేనివి

గరిడేపల్లి : భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి దేశానికి సేవలు మరువలేనివని బీజేపీ మండల అధ్యక్షుడు నర్సింగ్ అంజయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం గరిడేపల్లి మండల కేంద్రంలో వాజ్‌పేయి శత జయంతి వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ ప్రగతి ప్రస్థానానికి బాటలు పరిచిన దార్శనికుడు వాజ్‌పేయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు జనగల శ్రీనివాస్‌గౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి, సీనియర్ నాయకులు పాలిశెట్టి అంజయ్య, తాళ్ల నరేష్, రావుల ఆంజనేయులు, సాగర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాజ్‌పేయి శత జయంతి వేడుకలు

నడిగూడెం : మండల పరిధిలోని రామాపురంలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో భారతరత్న, దివంగత ప్రధాని వాజ్‌పేయి శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు బండారు వీరబాబు, గ్రామ శాఖ కన్వీనర్ బండారు ఉపేంద్ర, నాయకులు లింగరాజు, వెంకటేశ్వర్లు, ఐలమ్మ, లింగయ్య పాల్గొన్నారు.